# కర్నూలు | నంద్యాల వార్త

18 జనవరి 2026 | ఆదివారం | పేజీలు 4


## యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తాం : మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్



**కర్నూలు, సీటీ జనవరి 17, ప్రభాతవార్త :** క్రీడల అభివృద్ధికి కృషి చేస్తూ యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తామని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. స్థానిక ఎస్టిబిసి కళాశాల మైదానంలో టిజిబి, లక్కీ టు వెంకటేశ్వర్లు యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో క్రీడలు అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టమన్నారు. క్రికెట్ పోటీలలో 80 జట్లు పాల్గొనడం విశేషం అన్నారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించడమే ధ్యేయంగా టీజీబి,లక్కీ టు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి, తన తనయుడు టీజీ భరత్ పేరు మీద మొదటి బహుమతిగా లక్ష రూపాయలు, రెండవ బహుమతిగా 50వేల రూపాయలను నిర్వాహకులు ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా యువత క్రీడల్లో పాల్గొనడం వల్ల చెడు అలవాట్లకు దూరంగా క్రమశిక్షణ గల పౌరులుగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడి వారు ఎంచుకున్న రంగాలలో మరింత రాణించేందుకు అవకాశం ఉంటుందని టీజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోటీల నిర్వాహకుడు లక్కీ టు గోపి తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల ఎన్జీవో కాలనీలో.. విషాదం..!

### ఇద్దరు పిల్లలను చంపి.. తల్లి ఉరివేసుకొని ఆత్మహత్య





**నంద్యాల జనవరి 17,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల పట్టణంలోని యన్జిఓ కాలనీల్లో లలితా నగరులో శనివారం విషాదం చోటు చేసుకుంది.. తల్లి తన ఇద్దరు పిల్లలను చంపి.. తాను ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది.. మృతులను మల్లికా (26), ఇషాన్ సాయి (2) గా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక లలిత నగర్ కు చెందిన ఉదయ్ కిరణ్‌కు.. ఎన్జీవో కాలనీకి చెందిన మల్లికతో ఏడేళ్ల క్రితం వివాహం అయ్యింది. వీరికి ఇద్దరు పిల్లలు.. కొన్నేళ్ల నుంచి భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. నిన్న రాత్రి కూడా గొడవ జరిగినట్లు సమాచారం. అనంతరం పిల్లలను తీసుకొని గదిలోకి వెళ్లి.. మల్లికా తలుపు వేసుకుంది. తర్వాత పిల్లలను చంపి తాను ఆత్మహత్య చేసుకుంది. ఉదయం గది తలుపులు బద్దలు కొట్టి చూడగా.. ముగ్గురు విగత జీవులుగా పడి ఉన్నారు. కొనఊపిరితో ఉన్న ముగ్గురినీ కుటుంబ సభ్యులు ప్రభుత్వాస్పత్రికి తరలించగా, కోలుకోలేక మృతి చెందారు. అయితే ఈ ఆత్మహత్యలపై పలు అనుమానాలు పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకు చిన్న పిల్లలకు విషయం ఇచ్చి ఆమె తనువు చాలిస్తుందనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. భర్త, ఆడపడుచులే తల్లి, పిల్లలను చంపారంటూ ఆమె కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సంక్రాంతి బ్రహ్మోత్సవాలకు.. పూర్ణాహుతి



**శ్రీశైలంప్రాజెక్టు జనవరి 17,ప్రభాతవార్త :** మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకుని పంచాహ్నికదీక్షతో ఏడురోజుల పాటు నిర్వహింపబడే సంక్రాంతి బ్రహ్మోత్సవాలలో ఆరవరోజున శ్రీ స్వామి అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించబడ్డాయి. తరువాత శ్రీస్వామివారి యాగశాలలో శ్రీచండీశ్వరస్వామివారికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం పూర్ణాహుతి, కలశోద్వాసన, త్రిశూలస్నానం,మహదాశీర్వచనం జరిపించబడ్డాయి. పూర్ణాహుతి కార్యక్రమంలో శాస్త్రోక్తంగా నారికేళాలు, పలు సుగంధ ద్రవ్యాలు, నూతన వస్త్రాలు మొదలైన ద్రవ్యాలను హోమగుండంలోకి ఆహుతిగా సమర్పించి యాగపూర్ణాహుతి కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగింది. అనంతరం వసంతోత్సవం జరిపించబడింది.

అనంతరం జరిగిన వసంతోత్సవంలో ఆలయ అర్చకులు, వేదపండితులు వసంతాన్ని (పసుపు, సున్నం కలిపిన



మంత్ర పూరిత జలం) సమంత్రకంగా భక్తులపై ప్రోక్షించారు. తరువాత జరిగిన అవబృథస్నానంలో చండీశ్వరస్వామికి ఆలయపుష్కరిణి వద్ద ఆగమ శాస్త్రోక్తంగా స్నపన కార్యక్రమం నిర్వహించబడింది. చివరగా త్రిశూలస్నాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు దేవకి వెంకటేశ్వర్లు, ప్రత్యేక ఆహ్వానితులు ఎ.శ్రీనివాసులు, ప్రధానార్చకులు స్థానాచార్యులు (అధ్యాపక) వేదపండితులు, అర్చకస్వాములు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**సదస్యం నాగవల్లి:**
సంక్రాంతి బ్రహ్మోత్సవాలలో భాగంగానే సాయంత్రం స్వామి అమ్మవార్ల నిత్య కల్యాణమండపంలో సదస్యం మరియు నాగవల్లి కార్యక్రమాలు జరిపించబడ్డాయి. సదస్యం కార్యక్రమంలో వేదపండితులచే వేదస్వస్తి, చేశారు. నాగవల్లి కార్యక్రమంలో సంక్రాంతి పర్వదినాన కల్యాణోత్సవం జరిపించబడిన అమ్మవారికి ఆగమశాస్త్రం సంప్రదాయం మేరకు మెట్టెలు, నల్ల పూసలు సమర్పించారు.

**ధ్వజావరోహనా:** బ్రహ్మోత్సవాలలో భాగంగా సాయంకాలం ధ్వజావరోహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ ధ్వజావరోహణ కార్యక్రమంలో ఉత్సవాల మొదటి రోజున బ్రహ్మోత్సవ ప్రారంభ సూచకంగా ఆలయ ధ్వజస్తంభంపై ఆవిష్కరింపజేసిన ధ్వజపటం అవరోహణ చేశారు.



### ఎకానమీ దిశగా..
## వ్యర్థాల నిర్వహణ

**: పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంతో కొత్త ప్రాజెక్టులు**



**కర్నూలు, జనవరి 17, ప్రభాతవార్త :** సర్క్యులర్ ఎకానమీ అమలులో భాగంగా వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను పటిష్టపరిచి, పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య (పిపిపి) ప్రాజెక్టుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశిం చారు. శనివారం కలెక్టరేట్‌లో సర్క్యులర్ ఎకానమీ మరియు పిపిపి ప్రాజెక్టులపై అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. వ్యర్థాల నుంచి సంపద సృష్టి, వనరుల పునర్వినియోగంపై దృష్టి సారించాలని తెలిపారు. వినియోగించిన వస్తువులను పారవేయకుండా తిరిగి ఆర్థిక వ్యవస్థలోకి తీసుకురావాలని, నగర పాలక సంస్థలు మరియు పంచాయతీల్లో జీరో వేస్ట్ లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచిం చారు. పంటల వ్యర్థాల ద్వారా అవసరమైన వస్తువులు, సంచులు, తాళ్లు, ప్లేట్లు తదితర ఉత్పత్తుల తయారీ, వనరుల పునఃవినియోగం, మరమ్మత్తు, పునరుద్ధరణ, రీసైక్లింగ్ వంటి చర్యలతో వ్యర్థాల పరిమాణం తగ్గించి ప్రజల అభివృద్ధికి దోహదపడే పరిశ్రమల ఏర్పాటుపై దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో కర్నూల్ మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, పరిశ్రమల శాఖ జీఎం జవహర్ బాబు, సీపీఓ భారతి, డీపీఓ భాస్కర్, మెప్మా పీడీ శ్రీనివాసులు, డీఆర్‌డీఏ ఏపీడీ నరసమ్మ, ఏపీఎంఐపీ ఏపీడీ అశోక్ కుమార్ పాల్గొన్నారు. డీఆర్ఓ వెంకటనారాయణమ్మ, ఆదోని మరియు పత్తికొండ ఆర్డీవోలు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇంజనీర్, మున్సిపల్ కమిషనర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

## జిల్లా సమస్యలపై ఎంపీకి.. విన్నవించిన జిల్లా అధ్యక్షురాలు

**– సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం ఎంపీ హామీ**



**ఆదోనిటౌన్, జనవరి 17, ప్రభాతవార్త;** జిల్లాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ శనివారం కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుకు విన్నవించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదోని పట్టణంలో ఎంతో కాలంగా ప్రజలకు ప్రధాన రవాణా మార్గంగా ఉన్న పాత బ్రిడ్జి ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుని, ఎప్పుడు ప్రాదం జరుగుతుందోనన్న భయాందోళనలో ప్రజలు జీవిస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని భావించి ఎంపీకి వినతి పత్రం అందించడం జరిగిందన్నారు. ఈ బ్రిడ్జిపై రోజూ వేలాది మంది పాదాచారులు, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వాహనాలు ప్రయాణిస్తుంటాయన్నారు. చిన్నపాటి వర్షం వచ్చినా బ్రిడ్జిపై గోతలు, ఇనుప రాడ్లు బయటపడి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. ఇప్పటికే పలుమార్లు స్థానికులు ప్రమాదాలకు గురయ్యారన్నారు. శాశ్వత పరిష్కారం లేదన్నారు. పాత బ్రిడ్జిని వెంటనే పరిశీలించి తాత్కాలిక మరమ్మతులు కాకుండా శాశ్వత పరిష్కారంగా కొత్త బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలన్నారు. అత్యవసర భద్రతా చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలను కాపాడాలన్నారు. స్పందించిన ఎంపీ బ్రిడ్జి సమస్య పరిష్కారానికై కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఎంపీని కలిసిన వారిలో నాయకులు రామకృష్ణ, నాగరాజు, మాజీ సర్పంచ్ కపటి మాధవ్, కల్లుభాయి మల్లికార్జున, విజయ్ తదితరులు ఉన్నారు.

## ఆధ్యాత్మిక సేవలో ఎమ్మెల్యే బుడ్డా

**: తూర్పుగోదావరి జిల్లాలో పలు పుణ్యక్షేత్రాలలో ప్రత్యేక పూజలు**

**ఆత్మకూరు జనవరి 17 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన శక్తిపీఠాలలో కొలువైన అమ్మవార్ల ఆశీస్సుల కోసం శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్యాత్మిక సేవలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రముఖ శైవ క్షేత్రాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు శనివారం తూర్పుగోదావరి జిల్లాలోని ద్రాక్షారామం ఆలయంలో స్వయంభువు శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి శ్రీ మాణిక్యంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు పిఠాపురంలోని ప్రముఖ శైవ శక్తి పీఠం శ్రీ కుక్టేశ్వర స్వామి శ్రీ పురు హుతిక అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు ముందుగా ఆలయ మర్యాదలతో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని ఘన స్వాగతం పలికి దేవస్థానం అధికారులు ఆలయ వేద పండితులు గౌరవంగా ఆహ్వానం పలికారు ఆధ్యాత్మిక సేవలో ఉంటూ శ్రీశైలం నియోజకవర్గం ప్రజల ఆరోగ్యం సంక్షేమంపై రాష్ట్రంలో వెలిసిన ప్రముఖ పుణ్యక్షేత్రాలతో పాటు ఆధ్యాత్మిక సేవలో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి నిలిచారు స్వామి అమ్మవార్ల ఆశీస్సులతో అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నారు వీరి వెంట కేసీ కెనాల్ రాష్ట్ర చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు



## పేదల ఆరోగ్య భద్రతకు.. కూటమి అండా.. : ఎంపీ బస్తిపాటి



**కర్నూలు జనవరి 17 ప్రభాతవార్త ప్రతినిధి :** పేదల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. వెల్దుర్తి మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన మిద్దె శివ శంకర్ కి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వచ్చిన ఆర్థిక సహాయాన్ని ఆయన నగరంలోని తన కార్యాలయంలో అందజేశారు..శివ శంకర్ ఇటీవల కిడ్నీ కి సంబంధించిన సమస్యతో బాధపడుతూ ఓ ప్రైవేట్ అసుపత్రి లో చికిత్స పొందాడు.. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం ఎంపీ నాగరాజును సంప్రదించి, ఆయన సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ.1,72,027 మంజూరయ్యాయి. సీ.ఎం.ఆర్.ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందడానికి కృషి చేసిన ఎంపీ కి లబ్దిదారుడు కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన డైరెక్టర్ పర్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఆదోని ఎమ్మార్వో కార్యాలయంలో తెలుగు తమ్ముళ్లు.. బైటాయింపు

**: అక్కడ ఉన్నది వీళ్లే బీజేపీ నాయకులు దేశాయి చంద్ర..**
**: వైసీపీ నాయకుడు సుబ్బారెడ్డి, సతీష్ మాత్రమే..!**



**ఆదోని, జనవరి 17 ప్రభాతవార్త :** సంక్రాంతి సెలవు రోజున ఆదోని ఎమ్మార్వో కార్యాలయంలో చీకటి ఒప్పందాలు జరిగాయని, అందులో టీడీపీ నాయకులు ఉన్నారంటూ సోషల్ మీడియాలో సాగుతున్న తప్పుడు ప్రచారాన్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండించింది. శనివారం టీడీపీ పట్టణ అధ్యక్షుడు బి. తిమ్మప్ప ఆధ్వర్యంలో నాయకులు ఎమ్మార్వో కార్యాలయాన్ని సందర్శించి, డిప్యూటీ తాసిల్దార్ బాబును నిలదీశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ బాబు వాస్తవాలను వెల్లడిస్తూ పండుగ రోజున తన వద్దకు వచ్చింది బీజేపీ నాయకుడు దేశాయి చంద్ర, వైసీపీ నాయకుడు పులివెందుల సుబ్బారెడ్డి, సతీష్ మాత్రమేనని, అక్కడ టీడీపీ నాయకులు ఎవరూ లేరని స్పష్టం చేశారు. దీంతో ప్రత్యర్థుల కుట్ర బట్టబయలైందని టీడీపీ నేతలు పేర్కొన్నారు. తమ నాయకుడు



మీనాక్షి నాయుడు 40 ఏళ్ల రాజకీయ జీవితం మచ్చలేనిదని, భూ కబ్జాలకు పాల్పడే సంస్కృతి తమది కాదని వారు ధ్వజమెత్తారు. వైసీపీ, బీజేపీ నేతలు కుమ్మక్కై చేస్తున్న ఈ రాజకీయ నాటకాన్ని ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆరెకల్ రామకృష్ణ, లక్ష్మీనారాయణ, జై రామ్, అంజనమ్మ, గణేకల్లు బి. విరుపాక్షి, పాండవుగల్ అయ్యన్న తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి

**కర్నూలు అర్బన్ జనవరి 17 ప్రభాతవార్త**

పల్నాడు జిల్లా, పిన్నెల్లిలో దళిత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మండా సాల్మన్ హత్యకు కూటమి ప్రభుత్వ వైఖరే కారణం అంటూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కర్నూలు పాత బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బీ.ఆర్. అంబేడ్కర్ విగ్రహం వద్ద కర్నూలు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై రెడ్ బుక్ రాజ్యాంగం" అమలు చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార బలంతో అక్రమ కేసులు, దాడులు, బెదిరింపులు అధికమవుతున్నాయని, ప్రత్యేకంగా దళితులపై జరుగుతున్న అణచివేత తీవ్ర ఆందోళనకరంగా మారిందని విమర్శించారు. మండా సాల్మన్ పాశవిక హత్య రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని స్పష్టమైన నిదర్శనం అని పేర్కొన్నారు. హత్యకు బాధ్యులను వెంటనే గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా.. చర్యలు



**– నగరపాలక కమిషనర్ పి విశ్వనాథ్**

**కర్నూలు మున్సిపల్, జనవరి 17, ప్రభాతవార్త:** నగరంలో రానున్న వేసవికాలంలో ఎలాంటి తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ అధికారి పి విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం అశోక్‌నగర్‌లోని నీటి శుద్ధి కేంద్రాన్ని ఆయన అకస్మికంగా తనిఖీచేశారు. నీటి శుద్ధి ప్రక్రియలో ఉపయోగించే ఫెర్రిస్ ఆలమ్, లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ సిలిండర్ల వినియోగంపై పూర్తిస్థాయి జాగ్రత్తలు పాటించాలన్నారు. శుద్ధికే ంద్రంలో ఎలక్ట్రికల్ మీటర్లు, స్రాబ్ యూనిట్‌ను పరిశీలించి భద్రతాపరంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. స్టాక్ నిల్వల పటి ్టకలు, సిబ్బంది హాజరుపట్టికలను పరిశీలించి ఎటువంటి లోపాలకు అస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో 0.15 టిఎంసి, సుంకేసుల ప్రాజెక్టులో 1.2 టీఎంసీ నీటి నిల్వలపై ఎప్పటికప్పుడు జలవనరుల శాఖతో సమన్వయం ఉండాలని తెలిపారు. గాజులదిన్నె ప్రాజెక్టులో 1 టిఎంసి నీటిని నిల్వ చేసుకునేలా జలవనరులశాఖ అధికారులతో ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్‌రెడ్డి, డిఈఈ గిరిరాజ్, ఏఈ జనార్ధన్, ఇంచార్జ్ కేశవ్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



## జాలవాడిలో.. గంజాయి కలకలం ..!

**: గ్రామంలో గంజాయి అమ్ముతుండగా పట్టుకున్న పోలీసులు**
**: 1100 గ్రాముల గంజాయి స్వాధీనం**
**: ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ ,**

**పెద్దకడబూరు జనవరి 17 ప్రభాతవార్త :** మండల పరిధిలో జాలవడి గ్రామంలో గంజాయి కలకలం రేగింది గ్రామంలో గుట్టు చప్పుడు కాకుండా కురువ మల్లికార్జున అనే వ్యక్తి సాగు చేసి ఓ కొట్టంలో పెట్టి కురువ ఓంకారి అనే వ్యక్తికి అమ్ముతుండ గా కోసిగి సీఐ మంజునాథ ఆధ్వర్యంలో ఎస్సై నిరంజన్ రెడ్డి పోలీసులు గంజాయి ఉన్న కొట్టం పై దాడి చేసి మల్లికార్జున ఓంకారుల ను పట్టుకొని అరెస్ట్ చేశారు వారి వద్దనుండి 1100 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నిరంజన్ రెడ్డి విలేకరులకు తెలిపారు అరెస్ట్ చేసిన ఇద్దరు నిందితులను గౌరవ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచ గా 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు ఎవరైనా నిషేధిత గంజాయిని అమ్మిన కొన్న కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు

## గుడికల్ గ్రామంలో.. గడ్డివాము దగ్ధం

**ఎమ్మిగనూరు రూరల్ జనవరి 17 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుడేకల్ గ్రామం న్యూ ఎస్సీ కాలనిలో వరి గడ్డివాము దగ్ధమై లక్ష ఆస్థి నష్టం జరిగినట్లు రైతు పాపాయ్యారు. శనివారం రైతు వన్నెపోగు రాజు తనకు ఉన్న ఐదు పశువుల కోసం లక్ష రూపాయలు పెట్టి పశుగ్రాసం కొనుగోలు చేసి దొడ్డిలో వేసుకున్నారు. శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గడ్డివాముకు నిప్పు పెట్టడంతో మంట చెలరేగి చుట్టుపక్కల వారు గమనించి అగ్నిమాపక సమాచారం ఇవ్వగా మంటలు చెలరేగి,అంతులోపే గడ్డివాము ఖాళీ బూడిదైపోయిందని రైతు కన్నీరు మునీరయ్యారు. రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.



# కూటమి ప్రభుత్వం దళితులపై దాడులు, హత్యలు ఆపాలి

## – వైఎస్సార్‌సీపీ



**నంద్యాల, జనవరి 17, ప్రభాతవార్త ప్రతినిధిః** కూటమి ప్రభుత్వం దళితులపై దాడులు, హత్య రాజకీయాలు, రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని ఆపాలని లేనిపక్షంలో ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని నంద్యాల వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తిరుపతయ్య, క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కార్ రవికుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇటీవల పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిన్నెల్లి గ్రామంలో మందా సాల్మన్ అనే దళితున్ని హత్య గావించిన సంఘటనపై శనివారం మాజీ శాసన సభ్యుడు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ఆదేశాల మేరకు నంద్యాల పట్టణంలోని బొమ్మలసత్రం సర్కిల్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా ఎస్సీ సెల్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఆద్వర్యంలో నిరసన చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో కూటమి ప్రభుత్వం దళితులపై చేస్తున్న దాడులు, హత్యలు, దారుణాలను తీవ్రంగా ఖండించారు. ఈసందర ్భంగా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తిరుపతయ్య, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కారు రవికుమార్‌లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దళితులపై దాడులు కొనసాగిస్తున్నారని ఇప్పటికి ముగ్గురిని హత్యగావించడం దారుణమైన చర్యలన్నారు. ఈరాజకీయ హత్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వ కార ్యకర్తలు మందా సాల్మన్ అనే దళితున్ని హత్యగావించడం హేయమైన చర్య అన్నారు. దళితుల పక్షాన తానున్నానని చెబుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దళితులపై జరుగుతున్న దాడులపై ఎందుకు నోరు విప్పడం లేదని సూటిగా ప్రశ్నించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు దాల్మిల్ అమీర్, జిల్లా మేధావుల విభాగం అధ్యక్షుడు రసూల్ అజాద్, వైసీపీ జిల్లా సెక్రెటరీ దేవనగర్ బాషా, కౌన్సిలర్ చంద్రశేఖర్, జిల్లా వైసీపీ బీసీ సెల్ రామలక్ష్మయ్య, వైసీపీ నాయకుడు సాయిరాంరెడ్డి, మాజీ కౌన్సిలర్స్ మునయ్య, కన్నమ్మ, చాణిక్య రాజ్, ఎమ్మార్పీఎస్ రవికుమార్, కిరణ్, చల్లా సత్యం, చెన్నకేశవ, అరేల్, ఎర్రన్న, తిమ్మరాజు, దేవా, బషీర్ నరసింహులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించండి

## – తహసీల్దార్ లక్ష్మీనారాయణ



**హాలహర్వి, జనవరి 17, ప్రభాతవార్త;** వీఆర్వోలు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్ లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వోలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని బాపురం, సిద్ధాపురం, బేవినహాల్ గ్రామాల్లో రీ సర్వే ప్రారంభించండి జరిగిందని తెలిపారు. రీ సర్వేపై వీఆర్వోలు, రైతులకు అవగాహన కల్పించి రీ సర్వేకు సహకరించేలా కృషి చేయాలన్నారు. అలాగే గ్రామాల్లో చౌక దుకాణాల్లో కార్డుదారులకు రేషన్ బియ్యం సక్రమంగా అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ బ్రహ్మయ్య, సర్వేయర్ మంజుభార్గవి, ఆయా గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.

# ఎం.పి.డి.ఓ.కార్యాలయాన్ని సంధర్శించిన డిడిఓ



**నందికొట్కూరు, జనవరి 17, ప్రభాతవార్త:** పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఆత్మకూరు డి.డి.ఓ.అన్వరా బేగం శనివారం సంధర్శించారు. ఈ సంధర్భంగా ఆమె రికార్డులను పరిశీలించారు. మండల అభివృద్ధి కార్యక్రమాలపై మండల అభివృద్ధి అధికారి సుబ్రమణ్యం శర్మతో చర్చించారు. అనంతరం నియోజకవర్గంలోని అయిదు మండలాలకు సంభధించిన డిప్యూటి ఎం.పి.డి.ఓ.లు, పంచాయితీ కార్యదర్శిలతో సమావేశం నిర్వహించి స్వామిత్వ సర్వే గ్రామాలలో పన్ను వసూళ్ళపై చర్చించి వసూళ్ళు వేగవంతంగా పూర్తి చేయాలని వారికి తగిన సలహాలు సూచనలు చేశారు. అలాగే అందరు సమయపాలన పాటించాలని తెలిపారు.

# ఈకేవై సర్వే త్వరగా పూర్తి చేయాలి



**వెలుగోడు, జనవరి 17, ప్రభాతవార్త :** పట్టణంలోని 1,2,3,4,5వార్డుల పరిధిలో నిర్వహిస్తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ఇంటింటి పెండింగ్ మరియు సిటిజన్ ఈ కేవై త్వరగా పూర్తి చేయాలని మండల అభివృద్ధి అధికారి మధుసూధన్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన సర్వేను పరిశీలించారు. అనంతరం సిబ్బందికి తగిన సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓ చాంద్‌బాష తదితరులు పాల్గొన్నారు..

# అనుమతులు లేకుండా వెంచర్లు వేస్తే.. చర్యలు..! - కమీషనర్



**నందికొట్కూరు, జనవరి 17, ప్రభాతవార్త :** మున్సిపల్ పరిధిలో అనుమతులు లేకుండా వెంచర్లు వేస్తే చర్యలు తప్పవని పట్టణ మున్సిపల్ కమీషనర్ వెంకటరామిరెడ్డి హెచ్చరించారు. శనివారం పట్టణ పరిధిలో అనుమతులు లేకుండా వేస్తున్న వెంచర్లను కమీషనర్ పరిశీలించారు. వెంటనే తొలగించాలని ప్రజలు కూడా వెంచర్లకు అనుమతులు ఉన్నాయా లేవా అని అధికారులను విచారించి తెలుసుకోవాలని, అనుమతులు లేని వాటిలో కొనుగోలు చేస్తే అనంతరం ఇబ్బందులు తప్పవని ఆయన తెలిపారు. అలాగే నూతనంగా నిర్మిస్తున్న గృహాలకు అనుమతులు(అప్రూవల్) ఉన్నాయా, తగిన చలానాలు చెల్లించారా లేదా అని తనిఖీ చేశారు. టౌన్ ప్లానింగ్ అధికారి రంగస్వామి, వార్డు ప్లానర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో అన్ని దారుణాలే..



**కర్నూలు అర్బన్, జనవరి 17, ప్రభాతవార్త :** వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్సీపి కార్యకర్త మందా సల్మాన్ హత్యపై నిరసన వ్యక్తం చేసిన వైఎస్ఆర్సిపి కార్పొరేటర్లు నాయకులుపల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిన్నెల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీ కార్యకర్త మందా సల్మాన్ హత్యను నిరసిస్తూ కల్లూరు 33వ వార్డు కార్పొరేటర్ మైతాపు నరసింహులు మరియు కర్నూలు వైయస్సార్సీపీ యాక్టివిటీ సెక్రటరీ పాలకొలను రమేష్ ఆధ్వర్యంలో కల్లూరులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వ చేస్తున్న దారుణాలని ప్రజలు గమనిస్తున్నారని, రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో అక్రమాలు, చేయడం దారుణమని, వినతి పత్రం బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి సమర్పించారు. వైఎస్ఆర్ సీపీ కార్పొరేటర్లు సంగాల సుదర్శన్ రెడ్డి, నారాయణ రెడ్డి, గాజుల శ్వేతా రెడ్డి, పందిపాడు శివ శంకర్ రెడ్డి, రైతు సంఘం రంగప్ప, తిరుపాల్, తిరుమలేష్ గౌడ్, చెట్ల మల్లాపురం మధుగారు, బజారి, విష్ణు, నాయుడు, రాజేష్ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# 21న నందికొట్కూరు మండల సర్వసభ్య సమావేశం



**నందికొట్కూరు, జనవరి 17, ప్రభాతవార్త :** ఈ నెల 20న మండల సర్వసభ్య సమావేశం స్ధానిక మండల ప్రజా పరిషత్ సమావేశం భవనంలో నిర్వహించబడుతుందని మండల అభివృద్ధి అధికారి సుబ్రమణ్యంశర్మ తెలిపారు. మండల అధ్యక్షులు బాలాంకారి మురళీ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు, ఎం.పి.టి.సి.లు. సర్పంచులు, కో-ఆప్షన్ మెంబర్, మార్కెట్‌యార్డు ఛైర్మన్, వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు హాజరు అవుతారని కావున మండలంలోని అన్ని శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శిలు, తప్పని సరిగా అభివృద్ధి నివేదికలతో(పూర్తి సమాచారంతో) తప్పని సరిగా హాజరు కావాలని ఎం.పి.డి.ఓ,. తెలిపారు.

# ఉప్పర్లపల్లిలో దేశపు ఎద్దుల బలప్రదర్శన



**తుగ్గలి, జనవరి 17, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉప్పర్లపల్లి గ్రామంలో సంక్రాంతి సంభరాలు, శ్రీశ్రీశ్రీ మౌలాలి ఉరుసు మహోత్సవం సంధర్భంగా దేశపు ఎద్దుల బలప్రదర్శన పోటీలను గ్రామ పెద్దలు సర్పంచ్ కనికిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఉప్పర్లపల్లి సింగిల్ విండో సొసైటి ఛైర్మన్ అప్పవేణు, శ్రీనివాస్‌గౌడ్, నీలా ప్రసాద్, నీలా మనోహర్, ఈశ్వరయ్య, పుల్లనాగేంద్ర ల ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి కార్యనిర్వాహక రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకట్రాముడు పాల్గొని స్ధానిక గ్రామ పెద్దలతో కలిసి ప్రత్యేక పూజలు చేసి దేశపు ఎద్దుల బలప్రదర్శన పోటీలను ప్రారంభించారు. అనంతరం వారికి నిర్వాహకులు మనోజ్, బాస్కర్ శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ ఎద్దుల బలప్రదర్శన పోటీలో 20 జతలు పాల్గొన్నాయి. మొదటి విజేతకు బహుమతి దాతలు శ్రీరాములు బ్రదర్స్ రూ.50 వేలు, రెండవ విజేతకు బహుమతి దాతలు మౌలాలి బ్రదర్స్ రూ.40 వేలు, మూడవ విజేతకు బహుమతి దాత ఆర్.లక్ష్మణ్‌నాయక్ బాటతాండా గ్రామం,రూ.20 వేలు, నాలుగవ విజేతకు బహుమతి దాత ఎలగాని దేవేంద్ర రూ.10 వేలు, అయిదవ విజేతకు బహుమతి దాత పుల్ల లక్ష్మీదేవమ్మ, రూ.5 వేలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామాంజనేయులు, ప్రజ్ఞ స్కూల్ హెచ్.ఎం.సత్యనారాయణ, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, ఎస్టీసెల్ జిల్లా నాయకుడు రామునాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ విశ్వనాథ్, అప్ప జగన్ రాయల్, రాయిదాత పూలకుంట రవి పాల్గొన్నారు.

# 19న ములుగుందలో టెంకాయల వేలం పాట

**ఆస్పరి, జనవరి 17, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ములుగుందం గ్రామంలో వెలసిన శ్రీశ్రీ దస్తగిరి స్వామి 270వ ఉరుసు సంధర్భంగా టెంకాయలు వేలం పాటను ఈ నెల 19 వ తేదీన నిర్వహించనున్నట్లు దర్గా కమిటీ సభ్యులు నర్సిరెడ్డి, రామకృష్ణారెడ్డి, చిన్నాయప్ప, కృష్ణమూర్తి, స్వామివారి మునిమనవళ్ళు తెలిపారు. శనివారం వారు విలేకర్లతో మాట్లాడుతు ఫిబ్రవరి 3 నుండి 5వ తేదీ వరకు జరిగే దస్తగిరి స్వామి ఉరుసు సంధర్భంగా టెంకాయల వేలం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొనే వారు రూ..10 వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని, వేలం పాటను దక్కించుకున్న వారు అదే రోజు 20 శాతం చెల్లించాని వారు తెలిపారు. మరిన్ని వివరాలకు 9705107987, 9618623263 ఫోన్లకు సంప్రదించాలని తెలిపారు.

# 6 పుస్తకాల ఆవిష్కరణ



**కర్నూలు సీటీ, జనవరి 17, ప్రభాతవార్త :** సీనియర్ జర్నలిస్టు, సామాజిక రాజకీయ విశ్లేషకులు, సాహితీ స్రవంతి రాష్ట్ర గౌరవాధ్యక్షులు తెలకపల్లి రవి రచించిన ఆరు పుస్తకాలను గాడిచర్ల ఫౌండేషన్ అధ్యక్షులు కురాడి చంద్రశేఖర కల్కూర ఆవిష్కరించారు. శనివారం ఉదయం కృష్ణానగర్ లోని సాహితీ స్రవంతి ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన సభకు సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు ఆవుల బసప్ప సభాధ్యక్షులుగా వ్యవహరించారు. సభలో సభలో మేడే గీతాలు అనే సంకలనాన్ని రాయలసీమ విశ్వవిద్యాలయం తెలుగు ప్రొఫెసర్ డాక్టర్ జి. అరుణ పరిచయం చేశారు. ఆశ పథం అనే నవలను సాహితీ స్రవంతి ఆదోని డివిజన్ గౌరవాధ్యక్షులు, రచయిత్రి నాగమణి పరిచయం చేశారు. సజీవం కవిత్వాన్ని సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగారమోహన్ పరిచయం చేశారు. మీరే ప్రేరణ మీరే సాధన అనే పుస్తకాన్ని ప్రముఖ వ్యాఖ్యాత ఇనాయతుల్లా పరిచయం చేశారు. అభద్ర, ప్రజాగానం అనే పుస్తకాలను సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రఘుబాబు పరిచయం చేశారు. నేనెప్పుడూ కమ్యూనిజానికే సొంతం అనే ఆరుద్ర రాసిన పుస్తకాన్ని తెలకపల్లి రవి పరిచయం చేశారు. ఆవిష్కర్త మాట్లాడుతూ పుస్తకాలు సమాజాన్ని ముందుకు నడిపిస్తాయని, ప్రగతికి దారులు పరుస్తాయని అన్నారు. తెలకపల్లి రవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కేంద్ర సాహిత్య అకాడమీ లో జోక్యం చేసుకుంటుందని, గతంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అవార్డులను కవులు అవార్డు వాపసీ పేరుతో తిరస్కరించారని ఇప్పుడు కేంద్రమే అవార్డులు ఇవ్వడం తిరస్కరిస్తుందని అన్నారు. సాహిత్య అకాడమీలో ప్రభుత్వ జోక్యం ఎందుకో అర్థం కావడం లేదని, అది స్వయం ప్రతిపత్తి గల సంస్థ అని గుర్తు చేశారు. సభలో కవులు మారుతి పౌరోహితం, తెలకపల్లి మధుసూదన శర్మ, సాహితీ స్రవంతి నాయకులు గోరంట్ల, విజయులు తనగల,వెంకటేశ్వర్లు, గద్వాల ఈరన్న, ఎలమర్తి రమణయ్య, కళ్యాణదుర్గం స్వర్ణలత, బాలోత్సవం నాయకులు జె. రంగస్వామి హాజరయ్యారు.

# ఆదోని జిల్లా సాధనకై ఐక్యంగా పోరాడుదాం..!

## – జేఏసీ నాయకుల పిలుపు

**ఆదోని టౌన్, జనవరి 17, ప్రభాతవార్త;** ఆదోని జిల్లా సాధనకై ఐక్యంగా పోరాడుదామని ఆదోని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం ఆదోని జిల్లా కావాలని జేఏసీ నాయకులు చేపట్టిన దీక్షలు 63వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో ఆదోని బీజేపీ యువమోర్చా నాయకులు కూర్చున్నారు. ఈ దీక్షల్లో నాయకులు అంజయ్, రవిశంకర్, నరసింహులు, శివరాజు, నాగరాజు, ఈశ్వర్, రంగస్వామి, కాశీ విశ్వనాథ్, నరసింహులు, గోపాల్, హుసేని, నరేంద్ర, జయకృష్ణ, సాయి, భీమేష్, ఈరన్న, రాము, జాఫర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని జిల్లా అయితేనే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ఐదు నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. లేనిపక్షంలో ఆదోని జిల్లా సాధనకై ఉద్యమిస్తూనే ఉంటామన్నారు.




# పార్టీలకతీతంగా సేవలందిస్తున్నది మా ఎమ్మెల్యే కోట్ల

## – నాలుగు ఏళ్లు ఎటువంటి సమస్యలు పట్టించుకోని మీరా మాప్రభుత్వాన్ని విమర్శించేది



**బేతంచెర్ల, జనవరి 17, ప్రభాతవార్తః** రాజకీయ పార్టీలకతీంగా పట్టణంతో పాటు నియోజకవర్గంలో సేవలు అందిస్తున్న ప్రజాప్రతినిధిగా మా ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష రెడ్డి వ్యవహరిస్తుంటే నాలుగున్నర సంవత ్సరాలుగా ఎలాంటి అభివృద్ధి అందించని మీరా మా ప్రభుత్వాన్ని విమర్శించేదని నగర పంచాయితీ ఛైర్మన్ సిహెచ్ చలంరెడ్డి వ్యాఖ్యాలపై టీడీపీ నాయకులు మండిపడ్డారు. శనివారం టీడీపీ మండల కన్వీనర్ యల్లనాగయ్య, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి అధ్యక్షతన విలేఖరుల సమావేశంలో వారితో పాటు టీడీపీ నాయకులు భీమేశ్వర్‌రెడ్డి, బుగ్గన ప్రభాకర్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, జాకీర్ ఉశేన్, కౌన్సిలర్లు రామగోపాల్, రామాంజనేయులు, నంద్యాల మధు నాయకులు మాట్లాడారు. సంజీవ నగర్‌లో వీధిలైట్లు వెలగడం లేదని చెప్పిన కమిషనర్, ఏఈలు పట్టించుకోవడం లేదని నగర పంచాయితీ ఛైర్మన్ ఆరోపణలు చేయడం కేవలం ప్రభుత్వంపై బురదచల్లేందుకు చేస్తున్న వ్యవహారం కాదా అని వారు ప్రశ్నించారు. గత నాలుగున్నర సంవత ్సరాలుగా నగర పంచాయితీ ఛైర్మన్ మీరే ఉన్నారు. మీ ప్రభుత్వమే అధికారంలో ఉన్నా టీడీపీ కౌన్సిలర్‌లు గెలిచిన వార్డులను రోడ్లు, తాగునీటి వసతి సమస్యలపై ఎన్ని సమావేశాల్లో మొరపెట్టుకున్నా పట్టించుకున్నారా అని ప్రశ్నించారు. నీవు గెలుపొందిన ఒకటవ వార్డులో మౌలాలిస్వామి దర్గా నుండి ఓ ప్రైవేట్ పాఠశాల వరకు ఉన్న రహదారి ఎలా ఉందో ఒకసారైనా పరిశీలించారా అని ప్రశ్నించారు. అలాగే సిద్దప్ప గుడి వద్ద వున్న వాటర్ ట్యాంకు మరమ్మత్తులు చేయమంటే పట్టించుకోలేదని ఆరోపించారు. అలాగే చాకలిపేట వార్డుల్లో రోడ్లు తవ్వివదిలిపెడితే ప్రతి సర్వసభ్య సమావేశంలో మొరపెట్టుకున్నా పట్టించుకోలేదు కదా అన్నారు. కేవలం టీడీపీ వార్డు సభ్యులుగా గెలిచామన్న ఉద్దేశంతోనే పట్టించు కోలేదు కదా అన్నారు. దళితవాడల్లో సైతం ప్రత్యేక నిధులు ఉన్నా తాగునీటి సౌకర్యం కల్పించ లేదన్నారు. కేవలం సంజీవనగర్‌లో వీధిలైట్లు పడలేదని అందుకు అధికారులు సహకరించడం లేదని ఫిర్యాదుచేస్తామని బెదిరించడం ఎంతవరకు సమంజసమని వారన్నారు. ఏనాడు వార్డుల్లో తిరగని మీకు ఎన్నికలు వస్తున్నాయని సమస్యలు కనిపిస్తున్నాయా ఎన్ని ఆరోపణలు చేసినా రాబోయే ఎన్నికల్లో టీడీపీ మున్సిపల్ దక్కించుకుంటుందన్నారు. ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి తాగు నీటి సమస్య తలెత్తరాదని అనుక్షణం అధికారులను అప్రమత ్తం చేసి మీ హయాంలో ఉన్న నీటీ సమస్యను నేడు పూర్తిగా పరిష్కరించడం జరిగిందని ఈవిషయాలు గుర్తించుకోవాలని హితవు పలికారు. వారితో పాటు మేకల నాగరాజు, రూబెన్, సయ్యద్, సుబ్బారెడ్డి, పలువురు నాయకులున్నారు.

# ఎర్రమట్టి తవ్వకాలను ఆపాలి



**మహానంది, జనవరి 17, ప్రభాతవార్తః** శిరివెళ్ల మండల పరిధిలో జరుగుతున్న ఎర్రమట్టి తవ్వకాలను ఆపాలని మహానంది, శిరివెళ్ళ మండలాల ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. శనివారం జెసిబి మిషన్‌తో తవ్వి టిప్పర్ల ద్వారా తరలిస్తున్న ఎర్రమట్టి ప్రదేశాన్ని పరిశీలించారు. వారు మాట్లాడుతూ సిరివెళ్ళ మండల పరిధిలోని పోలేరమ్మ, శ్రీసర్వ లక్ష్మీనరసింహాస్వామి ఆలయాలకు, పొలాలకు, మహాదేవపురం గ్రామానికి సౌకర్యంగా వెళ్లె రస్తాను జెసిబి యంత్రంతో తవ్వి ఇటుకబట్టీలకు తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని తెలిపారు. నంద్యాల - గాజులపల్లె రహదారి నిత్యం రద్దీ ప్రాంతం కావడంతో వాహనాలు అతివేగంగా మట్టిని తీసుకెళ్తున్న సమయంలో ఏదైనా ప్రమాదం జరిగితే ఏవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. అతివేగంతో పరిమితికి మించి లోడుతో వెళ్తున్న ఎర్ర మట్టి టిప్పర్లు ప్రమాదకరంగా మారుతున్నాయన్నారు. యద్దేచ్ఛగా భారీ టిప్పర్లతో ఎ ర్రమట్టిని తరలిస్తున్నా రెవిన్యూ, పోలీస్, మైనింగ్ అధికారులు కన్నెత్తి చూడకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎర్రమట్టి తవ్వకాలకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. మహానంది, శిరివెళ్ళ, మండలాల నాయకులు జి నరసింహులు, గూడ పోగుల నరసింహులు, గద్దం ఈశ్వరయ్య, రవికృష్ణ, పెద్ద ఉశేని, మోష, సాలయాలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ట్రేడ్ బకాయిలపై 'కొరడా'

## – షరాఫ్ బజార్‌లోని 196 దుకాణాలకు క్లోజర్ నోటీసులు



**కర్నూలు మున్సిపల్, జనవరి 17, ప్రభాతవార్తః** నగరపాలక సంస్థకు రావాల్సిన ట్రేడ్ లైసెన్స్ బకాయిల వసూళ్ళను నగర పాలక సిబ్బంది వేగవంతం చేశారు. బకాయిలు చెల్లించాలని వ్యాపారులపై సిబ్బంది కఠిన చర్యలు చేపడుతున్నారు. పలుమార్లు నోటీసులు జారీచేసినప్పటికి స్పందించని దుకాణదారులపై నిబంధనల ప్రకారం చర్యలు కొనసాగుతన్నట్లు సిబ్బంది తెలిపారు. ఈక్రమంలో శనివారం షరాఫ్ బజార్ పరిధిలో సుమారు రూ.15 లక్షల ట్రేడ్ లైసెన్స్ బకాయిలు చెల్లించని 196 దుకాణాలకు క్లోజర్ నోటీసులు జారీచేశారు. అలాగే క్లోజర్ నోటీసులు జారీచేసినప్పటికి బకాయిలు చెల్లించకుండా వ్యాపారాలు కొనసాగిస్తున్న మూడు షాపులన్ సీజ్ చేశారు. మున్సిపల్ నిబంధనలను అక్రమిస్తు వ్యాపారాలు నిర్వహించడం చట్టవిరుద్ధమని బకాయిలు చెల్లించని పక్షంలో మరింత కఠిన చర్యలు తప్పవని ప్రజారోగ్యసిబ్బంది హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్సు బకాయిలు చెల్లించడం ప్రతివ్యాపారి బాధ్యత అని పేర్కొంటూ వెంటనే బకాయిలు చెల్లించి సహకరించాలని నగరపాలక సిబ్బంది వ్యాపారులను కోరారు. ఈతనిఖీల్లో శానిటేషన్ ఇన్స్పెక్టర్ రమేష్‌బాబు, ఆర్ రాజు, మునిస్వామి, అనిల్‌కుమార్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై డ్రైవర్లకు అవగాహన



**నంద్యాల, జనవరి 17, ప్రభాతవార్త ప్రతినిధిః** రోడ్డు ప్రమాదాలపై డ్రైవర్లకు కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ సూచనలతో పోలీస్ అధికారులు ప్రతి శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈసందర ్భంగా జిల్లా పోలీస్‌స్టేషన్ల పరిధిలో ముఖ్యమైన ప్రాంతాల్లో పోలీస్ అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందన్నారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్సులు, వాహనాలకు సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలని మరియు పరిమితికి మించి ప్రయాణికులను, సరుకులను రవాణా చేయరాదన్నారు. బైక్‌లు నడిపేవారు ఖచ్చితంగా హెల్మెంట్ ధరించేవిధంగా ఓవర్ స్పీడ్, ఓవర్‌లోడ్‌తో వాహనాలు వెళ్లకుండా తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతలపై పోలీసులు అవగాహన కలి ్పంచారు.

# ఆదోనిలో ప్రభుత్వ స్థలాలు, భూములను పరిరక్షించాలి



**ఆదోని క్రైమ్, జనవరి 17, ప్రభాతవార్త :** ఆదోని నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలు, భూములను పరిరక్షించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలన ఇన్చార్జి అధికారి గారికి సిపిఎం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఈరన్న, పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, నాయకులు గోపాల్, తిప్పన్న, వీరేష్, కృష్ణమూర్తి,తదితరులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వీరు మాట్లాడుతూ ఆదోనిలో ప్రభుత్వ స్థలాలు పరిరక్షించడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా ఉంటున్నారని వారు తెలిపారు. రహదారులు, వంకలు, వాగులు, స్మశాన వాటిక స్థలాలు, కొండ పరంపోగు స్థలాలు లాంటి వాటిపై కొంతమంది దేగా కన్నుతో అధికారుల సహకారంతో స్థలాలు గుర్తించి, వాటిని కబ్జా చేసే ప్రయత్నం జరుగుతున్న రెవెన్యూ అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా ఉన్నారని వారు తెలిపారు. అదేవిధంగా పేదలకు ఇస్తున్న ఇంటి స్థలాలు ఒకే ఇంటి పట్టాను పేర్లు మార్పుతో ఇద్దరు,ముగ్గురికి ప్రభుత్వ స్థలాలు ఇస్తూ ఒకరిపై ఒకరు గొడవలకు దారి తీసే విధంగా అధికారులు చేస్తున్నారని వారు మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్నత అధికారులు ఆదోని రెవెన్యూ కార్యాలయంలో ఉన్న భూ రికార్డులను ప్రక్షాళన చేస్తూ ఒకే పట్టా ఒకరికి ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బాధితులు అందరితో కలిపి తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళనలు నిర్వహిస్తామని వారు తెలిపారు.

# బాధితా కుటుంబాన్ని పరామర్శించిన టీడీపీ నేతలు



**మంత్రాలయం, జనవరి 17, ప్రభాతవార్త;** రామచంద్రనగర్ టీడీపీ కార్యకర్త సిద్దు తల్లి కురువ లక్ష్మి మృతిచెందారు. విషయం తెలుసుకున్న మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ టౌన్ ఇన్‌చార్జి వరదరాజులు, ఎంపీటీసీ వెంకటేష్, సొసైటీ డైరెక్టర్ డి.సి.తిమ్మప్ప, మండల కార్యదర్శి కమ్మరి నరసింహా, యూనిట్ కన్వీనర్ ఆర్.కె.రఘు, బూత్ ఇన్‌చార్జి మేక నరసింహా, టీడీపీ నాయకులు ఎం.రాజు, రామచంద్ర, మీడిగిలిదిన్నె ఖాసీం, మీడిగిలిదిన్నె రఘు బాధితా కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మట్టి ఖర్చులకు రాఘవేంద్రరెడ్డి రూ.5 వేలు సాయం అందించారు. బాధితా కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

# వసంతోత్సవంతో అత్యంత వైభవంగా ముగిసిన ప్రాతకోట శ్రీకాశీవిశ్వేశ్వర, శ్రీనాగేశ్వరస్వాముల తిరునాల

**: సంక్రాంతి తిరునాల శాంతియుతంగా జరిగేందుకు చర్యలు చేపట్టిన నందికొట్కూరు రూరల్ సిఐ సుబ్రమణ్యం**

**ప్రాతకోట (పగిడ్యాల), జనవరి 17, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పడమర ప్రాతకోట వెలసిన శ్రీ కాశీవిశ్వేశ్వర, నందీశ్వర, తూర్పు ప్రాతకోటలో వెలసిన శ్రీనాగేశ్వరస్వాముల తిరునాల శనివారం వసంతోత్సవంతో వైభవంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో సమీప గ్రామాల ప్రజలు పాల్గొని రంగులు చల్లుకుని ఆనందోత్సవాలలో మునిగితేలారు. ఈనెల 8వ తేదీన శ్రీనందీశ్వర, శ్రీకాశీశ్వర స్వామివారల మేటిసేవలుసాయంత్రం ప్రారంభమయ్యాయి. 12న మేటిసేవలు, 13న స్వామివారల పెండ్లికొడుకును చేసి గ్రామ పురవీధుల గుండా వైభవంగా ఉరేగింపు చేశారు. 14న రాత్రి 12గంటలకు కల్యాణ మహోత్సవం కనుల పండుగగా జరిగింది. 15న రథోత్సవంలో నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎంఎల్ఏ గిత్త జయసూర్య, నందికొట్కూరు మార్కెట్ యార్డు చైర్మెన్ ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, విశ్రాంత వ్యవసాయ సహాయ సంచాలకులు అశోకరత్నం, టిడిపి నాయకులు పల్లె రఘురామిరెడ్డి, సర్పంచ్ పిట్టం శేషమ్మ, డాక్టర్ పిట్టం నాగశేషులు, నంద్యాల టిడిపి యువత అధ్యక్షుడు మద్దిలేటి గౌడు, రాముడు అల్లీహుశేన్, దశరథరామిరెడ్డి, నంద్యా జిల్లా టిడిపి కార్యదర్శి సగినేల వెంకటరమణ, లక్ష్మాపురం మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి గోవిందు, బీసికార్పోరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, టిడిపి నాయకులు భూషిగౌడు, మిద్దె స్వాములు, బళ్ళారి శ్రీనివాసులు నాయుడు, సుభాన్‌భాష, అబ్దుల్ రఫీ, బాలీశ్వరగౌడు, తెలుగు వెంకటేశ్వర్లు,డిఫ్ శేషు, సమీప గ్రామాల నుంచి అశేషప్రజానికం పాల్గొనడంతో ఆలయ ప్రాంగణాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఆలయాలలో ఏపి హైకోర్డు న్యాయమూర్తి నూనెపల్లె హరినాథ్‌రెడ్డి, దంపతులు ప్రతే ్యక పూజలు చేశారు. 16న పారువేట నిర్వహించారు. 17న వసంతోత్సవంతో తిరునాల వైభవంగా ముగిసింది. తిరునాలను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు, కబడ్డీపోటీలు, పొట్టేళ్లపందెం, అంతరాష్ట్ర న్యాక్యాటగిరి పోటీలను రాష్ట్రటిడిపి మాజీ ప్రధానకార్యదర్శి మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి ప్రారంభించారు. అంతరాష్ట్ర 6పళ్ళ వృషభరాజముల బలప్రదర్శన పోటీలను ఎంఎల్ఏ గిత్త జయసూర్య ప్రారంభించారు. కబ్బాడీ పోటీలను నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎంఎల్ఏ గిత్త జయసూర్య ప్రారంభించారు. ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు విజేతలకు దాతలు అందజేసిన నగదు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పడమర ప్రాతకోట, తూర్ప ప్రాతకోటలో తిరునాల సందర్భంగా ఏలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా నంద్యాల జిల్లా ఎస్పి సునీల్ షెరాన్ ఆదేశాలమేరకు ఆత్మకూరు డిఎస్పి రామాంజులునాయక్ సూచనలమేరకు నందికొటూ ్కరు రూరల్ సిఐ టి.సుబ్రమణ్యం పర్యవేక్షణలో ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్ర, జూపాడుబంగ్లా మల్లికార్జున, మిడుతూరు ఎస్ఐ ఓబులేసు పోలీస్ సిబ్బందితో భారీ బందో బస్తు నిర్వహించారు. దీంతో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకపోవడం తోపాటు శాంతియుతంగా సంక్రాంతి తిరుణాల ముగియడంతో పోలీస్‌లు, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

# నెహ్రూనగర్ జెడ్పీపాఠశాలలో పూర్వపు విద్యార్థుల సమ్మేళనం



**పగిడ్యాల, జనవరి 17,ప్రభావార్త :** పగిడ్యాల, మండలం నెహ్రూనగర్ జెడ్పీపాఠశాల ఆవరణంలో శనివారం పూర్వపు విద్యార్థుల అపూర్వసమ్మేళనం జరిగింది. 1997-98వ సంవత్సరంలో 10వతరగతి విద్యనుఅభ్యషించిన విద్యార్థినీ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 28సంవత్సరాల క్రితం 10వతరగతి విద్యను అభ్యషించిన విద్యార్థినీ విద్యార్థులు తమకు విద్యాబోధన చేసిన గురవులను ఆహ్వానించి ఒకే వేధికపై అశీనులను చేశారు. అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మంచి క్రమశిక్షణతో విద్యను బోధించి మంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన గురువలను తాము ఎప్పటికీ మరిచిపోలేమనీ వారికి జీవితాంతం రుణపడివుంటామనీ పూర్వపు విద్యార్థినీ వారిసేవలను కొనియాడారు. గురువులు వెంకటేశ్వరావు, ఖాజా మోహినుద్ధిన్, ఈశ్వరయ్య, పుల్లారెడ్డి, మధుసూధనరావు, పార్వతమ్మ లను పూలమాలలువేసి దుశ్శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. పలువురు పూర్వపు విద్యార్థులు పాదాభివందనాలు చేసి వారి ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవీ అమ్మవారి తులాభారం

**ఆదోనిలీగల్, జనవరి 17, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలో కొలువై ఉన్న వాసవీ అమ్మవారి తులాభారం అమ్మవారి ఆత్మార్పణం సందర్భంగా ఆదివారం అధ్యక్షులు మిరియాల రాంప్రసాద్, కార్యదర్శి బింగి సూర్యమనోహర్‌రావు, కోశాధికారి జె.పి.వాసు, ఉపాధ్యక్షులు టి.జి.రాంప్రసాద్, ఆర్యవైశ్య సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 9 కేజీలు 60 మందికి పైగా ఈ తులాభారంలో పాల్గొన్నారు. 540 కేజీల ధాన్యం ఉత్సవ విగ్రహం 9 కేజీలు ఉందన్నారు. ఘనంగా అమ్మవారి తులాభారం చేపట్టినట్లు వారు తెలిపారు. అమ్మవారి జీవిత విశేషాలను తెలియజేశారు.



# రాజ్యాంగం స్థానంలో రెడ్ బుక్ రాజ్యాంగం

**– వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రేలంపాడు వెంకటేశ్వర్లు**



**మద్దికెర, జనవరి 17, ప్రభాతవార్త;** రాష్ట్రంలో రాజ్యాంగం స్థానంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమల వుతుందని వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేలంపాడు వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లా మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలో వైసీపీకి చెందిన దళిత కార్యకర్త ముందా సాల్మన్‌పై పచ్చమూకలు విచక్షణారహితంగా ఇనుప రాడ్లతో దాడికి పాల్పడ్డారని తీవ్రంగా ఖండించారు. దళితులపై జరుగుతున్న దాడులకు బాధ్యులైన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితా కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గంధం చంద్ర, చిత్రకంటి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన సండే స్కూలు క్యాంపులు




**కోవెలకుంట్ల, జనవరి 17, ప్రభాతవార్త :** పట్టణంలోని సియస్ఐ చర్చినందు రెండు రోజుల పాటుచిన్న పిల్లలకు సండే స్కూలు ట్రైనింగ్ ఘనంటగా ముగిసింది. స్థానిక సియస్ఐ చర్చి నందు బిసియం బృందము 16, 17 తేదిల్లో చర్చి నందు చిన్న పిల్లలకు ట్రైనింగ్ క్యాంపు నిర్వహించారు. ఇందులో బిసియం డైరెక్టరుయోహాన్ చాలా చక్కగా దేవుని వాఖ్యము పిల్లలకు అందించారు. అలాగుఏ టీమ్ సభ్యులు రవిరాజ్, ప్రేమకుమారు, ఇమ్మానియల్ క్యాంపు కన్వినరు చిన్నపుల్లయ్య దైవ సందేషము అందించారు. ఈకార్యక్రమమలు చివరి రోజున శనివారము చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో మహిళలు, పురుషులతో పాటు చర్చి సెక్రటరీ రత్నమయ్య, కమిటి సభ్యులు సుధీర్, అబినయ్, రాజాలు పాల్గొన్నారు అనంతరము మద్యహ్నాము బిసియం బృందము దైవ సందేషము వినడానాకి వచ్చిన వారందరికి బోజనము ఏర్పాటు చేశారు.

# జిల్లా స్థాయి కబడీపోటీలలో ప్రథమస్థానంలో నిలిచిన శకునాల జట్టు



**పగిడ్యాల, జనవరి 17, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పడరమ ప్రాతకోటలో వెలసిన శ్రీకాశీవిశ్వేశ్వర, నందీశ్వరస్వాముల వారల సంక్రాంతి తిరుణాల సందర్భగా ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి కబడీ పోటీలను 15న రాత్రి ఎంఎల్ఏ గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి ప్రారంభించారు. కబడీ జట్లమధ్య హోరాహోరీగా పోటీ నెలకొంది. 17న విజేతల ఫలితాలను నిర్వాహకులు తెలిపారు. కబడీ పోటీలలో 1వ స్థానంలో శకునాల జట్టు నిలిచింది. 2వ స్థానంలో నందికొట్కూరు మండలం దామగట్ల జట్టు నిలిచింది. 3వస్థానాన్ని అల్లూరు జట్టు కైవసం చేసుకుంది. 4వస్థానంలో నూతన పల్లె జట్టు నిలిచింది. 5వ ప్రాతకోట జట్టు నిలిచింది. 6వ స్థానంలో ప్రాతకోట జట్టు నిలిచింది. 6వస్థానాన్ని గంగపుత్ర జట్టు కైవసం చేసుకుంది.1వ బహుమతి రూ. 20వేలు,(దాత : కర్నూలు జలేందర్‌గౌడు, నాగేంద్రగౌడు, దివాకర్‌గౌడు ) 2వబహుమతి రూ. 15వేలు (దాత : నందికొట్కూరు విజయవాణి పబ్లిక్‌స్కూల్ రామసుబ్బారెడ్డి, శేఖరెడ్డి, రామసుబ్బారెడ్డి) 3వ బహుమతి రూ. 10వేలు (దాత: మీసేవ ప్రాతకోట మిద్దె శ్రీనివాసులు ) 4వ బహుమతి రూ. 8వేలు (దాత : ఉండవెల్లి కృష్ణారెడ్డి) 5వ బహుమతి రూ. 6వేలు (దాత : ప్రాతకోట మసీదుల సుభాన్‌భాష) 6వ బహుమతి రూ. 3వేలు ( దాత : ప్రాతకోట బుక్‌కీపర్ మిద్దె శేషన్న) నగదు బహుమతులను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కబడీ క్రీడాకారులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 20న సర్వసభ్య సమావేశం




**మద్దికెర, జనవరి 17, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 20న సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కొండయ్య శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను తెలియజేసి, ఇతర అంశాలపై సభాధ్యక్షుల అనుమతితో చర్చించడం జరుగుతుందన్నారు. అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలన్నారు.

# సీమ అభివృద్ధికి కృషి చేయాలి:తెలకపల్లి రవి




**కర్నూలు సీటీ, జనవరి 17, ప్రభాతవార్త :** పాలకులు రాయలసీమ అభివృద్ధికి కృషి చేయాలని ప్రముఖ రచయిత, సాహితీ స్రవంతి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తెలకపల్లి రవి అన్నారు. శనివారం సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్, రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రఘుబాబు తో కలిసి ఆయన కర్నూల్ నగరంలోని స్థానిక సి.క్యాంప్ లోని లలితకళా సమితిలో మీడియాతో చిట్ చాట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాయలసీమ ప్రాంతం తరతరాలుగా పాలకులచే తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందన్నారు. తద్వారా సీమకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. రాయలసీమలో నాటి ఆదిమానవుల సంచార చారిత్రక ఆనవాళ్ళు బయటపడ్డాయన్నారు. ఆదిమానవుల పాదముద్రల రూట్ మ్యాప్ పేరుతో రాయలసీమలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా కేతవరం ఆదిమానవుల గుహలు, జ్వాలాపురాల్లో అవకాశం ఉందన్నారు. ప్రధానంగా సాహిత్య రచనలకు తగిన ప్రోత్సాహం ప్రభుత్వాల నుంచి అందడం లేదన్నారు. సాంస్కృతిక రంగంపై కేంద్రం ఉక్కు పాదం మోపుతుందన్నారు. ఇటీవల కాలంలో సాహిత్య పుస్తకాల రవాణాకు ఉపయోగపడే బుక్ పోస్ట్ సర్వీసులను పోస్టాఫీసులు నిలిపివేయడం, సాహితి అవార్డులను సైతం నిలిపివేయడం కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక సాహిత్య వ్యతిరేక విధానాలకు అద్దం పడుతుందన్నారు. అసలు కంటే పెసర ఎక్కువ అన్నట్టు కొత్త కాల ముద్రణ కంటే పోస్టల్ చార్జీలే అధికమయ్యాయని ఎద్దేవా చేశారు. నాలెడ్జ్ సెంటర్ అంటే నాలెడ్జ్ లెస్ సెంటర్లుగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయన్నారు. మంత్రి పవన్ కళ్యాణ్ కు జపాన్ లో ఇచ్చిన అవార్డు జపాన్ కు సనాతన అవుతుంది తప్ప భారతదేశానికి కాదన్నారు. సనాతనం పేరుతో రాజకీయం దేశ సమైక్యతను దెబ్బతీస్తుందన్నారు. సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కేంగారమోహన్ మాట్లాడుతూ... నంద్యాల జిల్లా బనగానపల్లిలోని జ్వాలాపురంలో ఆదిమానవుని అవశేషాలు వాడిన పనిముట్లు బళ్ళారి లోని సంగనకల్ మ్యూజియంలో భద్రపరచడంలో ఆంతర్యం ఏమిటి అన్నారు. జిల్లా పురావస్తు శాఖ మ్యూజియం గొడ్డు పోయిందా అని ప్రశ్నించారు. మ్యూజి అని అభివృద్ధి చేయాలన్నారు.

# విధులకు గైర్హాజరైన వారికి షోకాజ్ నోటీసులు

**– ఎంపీడీఓ వరలక్ష్మి**



**హాలహర్వి, జనవరి 17, ప్రభాతవార్త ;** విధులకు గైర్హాజరైన సచివాలయ ఉద్యోగులకు షోకాజ్ జారీ చేస్తామని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులు హాజరు తదితర అంశాలపై పంచాయతీ కార్యదర్శులతో సమీక్షించారు. సచివాలయ ఉద్యోగులు ప్రతిరోజూ క్రమం తప్పకుండా బయోమెట్రిక్ విధానంతో హాజరు వేయాలని ఆదేశించారు. అలాగే సచివాలయ ఉద్యోగులు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. శనివారం బేవినహాల్, గూళ్యం, చింతకుంట తదితర గ్రామ సచివాలయాల్లో అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన సచివాలయ ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

# అసత్య ఆరోపణలు నమ్మవద్దు : ధర్మకర్త మాచాని శివశంకర్



**ఎమ్మిగనూరు రూరల్, జనవరి 17, ప్రభాతవార్త :** అసత్య ఆరోపణలు నమ్మవద్దని శ్రీ నీలకంటేశ్వర స్వామి జాతర రథోత్సవం సందర్భంగా తేరు బజారులో వెలిసిన అంగులకు ఎలాంటి రుసుము పెంచలేదని ఆలయ ధర్మకర్తలు మాచాని శివశంకర్ తెలియజేశారు. శనివారం ఈ సందర్బంగా ఆలయ ధర్మ కర్త మాచాని శివశంకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుండి తేరు బజార్లో వెలిసే తాత్కాలిక దుకాణాలకు ఒక్క రూపాయి కూడా పెంచలేదు కేవలం గాజులంగుల్లో స్వచ్చందంగా 3 సార్లు పెంచడం జరిగినది. కొందరు గిట్టన వాళ్లు కుర్ని కులస్తులపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఇంతవరకు మధ్య అంగళ్ళ వాళ్ళు రూపాయి కూడా పెంచలేదు, రమ్మన్నాము వ్యాపారం ఉందని రావడం లేదు.కొందరు కరోనా మరియు వ్యాపారాలు లేవు అని సాకులు చెబుతు పెంచుతామన్న ఒప్పుకోలేదు. కానీ తేరు మేటిదారులైన ముత్తయిదు కొడుకులు, చిన్న భజంత్రీలు, పెద్ద భజంత్రీలు, వడ్రంగి, కమ్మరి, కుమ్మరి ,వడ్డేవర్లు తేరు డెకరేషన్ కు, దేవాలయం కు రంగు వేయ వారు,విద్యుత్ అలంకరణ చేయు వారికి, మైక్ సెట్ వారికి, బారికెట్స్ ఏర్పాటు వారికి, తలారి, మొదలగు ఆయకట్టుదారులకు12 సంవత్సరాల నుండి 4 సార్లు పెంచడం జరిగినది. కానీ ఆ భారాన్ని కూడా భరిస్తూ వస్తున్నాము. ఈ సంవత్సరము జాతర ఖర్చులు స్వంతంగా దాదాపు 10 లక్షల మేటిదారులకు ఇవ్వడం జరిగినది. ఇప్పటివరకు మా సొంత డబ్బులను ఒక రూపాయి కూడా పొందలేదు. గత సంవత్సరము జాతర బాకీ 1,25,000 లోటుగా ఉంది. ఈ విధంగా 12 సంవత్సరాలుగా చాలా బాకీ ఉంది కానీ దాన్ని ఎవరిని అడగలేదు. ఈ సంవత్సరము మేటిదారులకు పెంచినందుకు మళ్లీ ఎక్కువ లోటు ఏర్పడుతుందని అన్నారు.జాతర జరిగిన వారం రోజులకు చందాకు ఒక్క సారి వెళ్లి 5,25,300/రసీదు తో తీసుకుని బ్యాంకులో జమ చేయడం జరిగినది.ఇంకా స్వీట్ స్టాల్ వాళ్లు, గాజుల వాళ్ళు లెక్కలు తీసుకుని బ్యాంకులో వేసిన తర్వాత మా అమోంటును తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కుర్ని కుల బాంధవులు, మాచాని శివశంకర్, జగదీష్, శ్రీకాంత్ ,పవన్ కుమార్ ,మురళీధర్, హనుమేష్, హరి శేఖర్, శివకేశవ ,అనుప్రసాద్, హనుమేష్, ఎంవి వెంకటేశప్పరాజు, ఎంబి మహేష్, రాఘవేంద్ర,రవితేజ, డాక్టర్ మహేష్, మారుతి, చంద్రశేఖర్, శంకర్, సోమేశ్, వెంకటేష్ ,శ్యామ్, జగన్నాథ్, నాగరాజు, సత్యనారాయణ, ప్రసాద్, గడిగే డాక్టర్ బాబు, శ్రీకాంత్, ఉపేంద్ర,మోహన్,కామర్ది మిన్నప్ప, రాజశేఖర్, మోనె ముని రెడ్డి, రాము, కుమార్, ఖడ్గ వీరా, లోకప్ప, కె సత్య, నీలకంఠ, లక్ష్మయ్య, బండా సిద్ధప్ప, పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి క్యాలెండర్ ఆవిష్కరణ



**దేవనకొండ, జనవరి 17, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన దేవనకొండలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో శనివారం వాల్మీకి సంఘం జాతీయ కార్యదర్శి ఆస్పరి శ్రీనివాసులనాయుడు నూతన వాల్మీకి మహర్షి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వాల్మీకి సంఘం నాయకులు ఎర్రగోటి అంజి, వరిముక్కల నాగేశ్వరరావు, బుర్రకుంట నాగమద్ది, మాజీ వైస్ సర్పంచ్ నాగరాజు, యర్రగోటి పరశురాముడు, ఎర్రగోటి మల్లి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి క్యాలెండర్‌ను ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. వాల్మీకి మహర్షి అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు.

# జాతీయ రహదారి-340సీ పాములపాడు వద్ద సర్వీసు రోడ్డుకు ప్రభుత్వం సుముఖత

**– మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి**



**పాములపాడు, జనవరి 17, ప్రభాతవార్త:** పాములపాడు మండలం నుండి కొత్తపల్లె మండల గ్రామాలకు అనుసంధానంగా ఉన్న 340-సీ జాతీయ రహదారి పాములపాడు వద్ద సర్వీసు రోడ్డు నిర్మించేందుకు ప్రభుత్వం, ఉన్నతాధికారులు సుముఖత చూపినట్లు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి తెలిపారు. ఆయన శనివారం పాములపాడు వద్ద నేషనల్ హైవేను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పాములపాడు మండలం నుండి కొత్తపల్లె మండలం దాదాపు 30 గ్రామాలకు వెళ్లాలంటే పాములపాడు వద్ద జాతీయ రహదారిపై సర్వీసు రోడ్డు అవసరం ఉందన్నారు. 340-సీ నేషనల్ హైవే నిర్మాణం నామ్ ్స ప్రకారం జరగలేదని నాసిరకంగా జరిగిందని ప్రజాధనం దుర్వినియోగం అయిందని 18 ఎం ఎం, 44 ఎం ఎం కంకర నాసిరకంగా వేసి రోడ్డు నాణ్యత లేకుండా వేశారన్నారు. ఈవిషయంపై ఈడీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈసర్వీసు రోడ్డు నిర్మాణం జరగాలని ఈప్రాంత ప్రజాసంఘాలు, వామపక్ష పార్టీలు వివిధ సంఘాలు, రైతులు కూడ అధికారులకు వినతిపత్రం అందించారన్నారు. స్వయాన లబ్ది వెంకటస్వామి కలెక్టర్‌ను కలిసినట్లు తెలిపారు. కలెక్టర్ స్పందించి ప్రజల ఇబ్బందులను గుర్తించి సర్వీసు రోడ్డు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం తహశీల్దార్ సుభద్రమ్మ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జాతీయ రహదారి అధికారుల నుండి అదేశాలు వచ్చిన వెంటనే సర్వీసు రోడ్డుకు కావాల్సిన ల్యాండ్ అక్వేవేషన్ చేసి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. చెలిమిల్ల సర్పంచ్ కోట్ల చంద్రారెడ్డి, ఎంపిటిసి సురేష్, లింగాల సర్పంచ్ బాల మల్లేశ్వర్‌రెడ్డి, వైసీపీ నాయకులు కోట్ల నాగేశ్వర్‌రెడ్డి, గోపాలు, జంబులయ్య, సిపిఎం పార్టీ నాయకులు వెంకటేశ్వర్‌రావు, సామన్న, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda,
Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**SHORT TERM NOTICE INVITING E-TENDER**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for purchase of Horsegram, Rajma and Cowpea Certified or TL Seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded from **website https://indiaseeds.enivida.com from 20.01.2026, 13.00 hrs.** The Tender fee is Rs.1180 and for further details visits our website **www.indiaseeds.com**. Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is 28.01.2026 till 14.00 hrs and the date of opening technical bid is 28.01.2026 at 14.30 hrs.
If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

**Regional Manager**
**National Seeds Corporation**
**Secunderabad**

**No. 1(23)/Mktg/NSC-HYD/2025-26/**
**Date: 17.01.2026**

# దేవాలయాల భూముల పరిరక్షణకు సత్వర చర్యలు చేపట్టాలి

**– జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్**



**నంద్యాల, జనవరి 17, ప్రభాతవార్త ప్రతినిధిః** దేవాలయాలకు చెందిన భూములు ఎలాంటి అక్రమాలకు గురికాకుండా సత్వర చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ ఆర్డీఓలు, తహశీల్దార్‌లను అదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో దేవాలయ భూముల పరిరక్షణ అంశంపై జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ల్యాండ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, బనగానపల్లె/డోన్ ఆర్డీఓలు నరసింహులు, ఆత్మకూరు ఆర్డీఓ శివ నాగజ్యోతి, దేవాదాయశాఖ అధికారి మోహన్, జిల్లా రిజిస్ట్రార్‌తో పాటు దేవాదాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దేవాలయ భూముల పరిరక్షణ బాధ్యత సంబంధిత కార్యనిర్వాహణ అధికారులపై ఉందన్నారు. రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో దేవాదాయశాఖ సిబ్బంది తప్పనిసరిగా పాల్గొని దేవాలయాల పేర్లు సక్రమంగా నమోదు చేయించుకోవాలన్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా దేవాలయ భూములు అక్రమ అక్రమణకు గురైనట్లయితే వెంటనే వాటిని గుర్తించి తదుపరి సమావేశంలో చర్చించి అక్రమణదారులను తొలగించే దిశగా చర్యలు తీసుకోవాలని అదేశించారు. దేవాదాయశాఖకు సంబంధించిన భూముల పేర్లను అన్‌లైన్‌లో మ్యూటేషన్ చేయించేవిధంగా సంబంధిత మండల తహశీల్దార్‌లకు సూచనలు జారీచేయాలని ఆర్డీఓలను జేసీ అదేశించారు.

# రెవెన్యూ క్లినిక్ అర్జీలకు.. తక్షణ పరిష్కారం

**: పెండింగ్ అర్జీలపై ప్రత్యేక చర్యలు**
**: పరిశ్రమల ఫౌండేషన్ స్టోన్ పనులు వేగవంతం**



**కర్నూలు, జనవరి 17, ప్రభాతవార్త :** రెవెన్యూ క్లినిక్‌లు, స్పెషల్ క్యాంప్‌ల ద్వారా వచ్చిన అర్జీలను పత్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి డిఆర్‌ఓను ఆదేశించారు. శనివారం ఉదయం రెవెన్యూ సమస్యలు, ఏపీఐఐసి అంశాలపై జిల్లా కలెక్టర్ డిఆర్‌ఓ, ఆర్డీఓలు, ఏపీఐఐసి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ క్లినిక్‌లు, స్పెషల్ క్యాంప్‌ల ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారానికి సంబంధించి పురోగతిని డిఆర్‌ఓ, ఆర్డీఓల నుంచి తెలుసుకున్నారు. పత్తికొండ, కర్నూలు ఆర్డీఓ కార్యాలయాలలో నిర్వహించిన రెవెన్యూ అధికారుల కాన్ఫరెన్సుల ద్వారా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. త్వరలో ఆదోని డివిజన్‌కు సంబంధించిన రెవెన్యూ అధికారుల కాన్ఫరెన్స్ నిర్వహించి పెండింగ్‌లో ఉన్న అర్జీలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని డిఆర్‌ఓ, ఆర్డీఓలను ఆదేశించారు. పరిశ్రమల అభివృద్ధి దిశగా ఎంవోయూ కుదుర్చుకున్న అన్ని పరిశ్రమలకు ఫౌండేషన్ స్టోన్ వేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఏపీఐఐసి జోనల్ మేనేజర్‌కు సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఓ సి.వెంకట నారాయణమ్మ, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, ఆదోని ఆర్డీఓ అజయ్ కుమార్, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన.. టిడిపి జిల్లా అధ్యక్షురాలు



**ఆదోని జనవరి 17 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్ ని టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ శనివారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అనంతరం జిల్లాలోని శాంతిభద్రతల విషయంపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ నాగరాజు యాదవ్. డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వర్ యాదవ్.గుడిసె రామకృష్ణ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## నూతన ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం

**– ముఖ్య అతిథులుగా మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఎన్ఎండి ఫిరోజ్‌లు**



**నందా ్యల, జనవరి 17, ప్రభాతవార్త ప్రతినిధిః** మూలసాగరంలోని ప్రసిద్ధ శ్రీచెన్నకేశవ ఆంజనేయస్వామి దేవస్థానం నూతన చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత ్సవ కార్యక్రమం ఈనెల 21న నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఎన్ఎండి ఫిరోజ్‌లను ఆహ్వానించినట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు. మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఎన్ఎండి ఫిరోజ్‌లు పాల్గొని నూతన పాలకమండలిని ఆశీర్వదించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో నరసింహులు, కెఎల్ దీపక్‌రెడ్డి, కామిని మల్లికార్జున, విశ్వనాథ్, శివరామ్‌రెడ్డి, చంటి తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో క్రీడాకారుడిని సన్మానించిన ఎమ్మెల్యే



**పత్తికొండ,జనవరి 17,ప్రభాతవార్త:** ఇటీవలె కాకినాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ తైక్వాండో పోటీలలో రెండవ బహుమతి సిల్వర్ మెడల్ సాధించిన జగ్గిలి చిన్న రాయుడును నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ శాలువ కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో హోసూరు గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలి



**పత్తికొండ,జనవరి 17,ప్రభాతవర్త:** డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య తెలిపారు. శనివారం స్తానిక కార్యాలయంలో జరిగిన క్రైమ్ మీటింగ్ లో ఆయన మాట్లాడుతు పత్తికొండ, తుగ్గలి, జొన్నగిరి, మద్దికేర, దేవనకొండ, ఆస్పరి, ఆలూరు, చిప్పగిరి సబ్ డివిజన్ పరిధిలో ఉన్న పెండింగ్(క్రైమ్) కేసులను జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు త్వరగా పూర్తి చేయాలని సర్కిల్ ఇన్స్పెక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.లు జయన్న, పులిశేఖర్, ఎస్సైలు పాల్గొన్నారు.

## గూడ్స్ రైలు ఢీ కొని.. వ్యక్తి మృతి



**తుగ్గలి,జనవరి 17,ప్రభాతవార్త:** తుగ్గలి రైల్వే స్టేషన్ సమీపం లోని కెఎం336 /25-27 వద్ద గూడ్స్ రైలు ఢీ కొని తుగ్గలి గ్రామానికి చెందిన మారెళ్ళ మంకీ మల్లికార్జున కుమారుడు ససునీల్ (36) శనివారం మృతి చెందినట్లు స్తానికులు తెలిపారు. సమాచారం అందుకున్న రైల్వే ఎస్సై లోకేష్‌బాబు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతునికి భార్య ఇద్దరు సంతానం కలరు.

# 20 నుంచి శ్రీచింతలముని నల్లారెడ్డి స్వాముల 36వ ఆరాధన



**ఆస్పరి,జనవరి 17,ప్రభాతవార్త:** ఈ నెల 20వ తేదీ నుండి మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో వెలుగొందుతున్న శ్రీచింతలముని, నల్లారెడ్డి స్వాముల వారి 36వ ఆరాదన మహోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త పార్వతి, గ్రామ పెద్దలు తెలిపారు. 20వ తేదీ ఉదదయం 8.30నుండి గణపతి పూజ, పుణ్యాహావాచనం, కంకణదారన, ఋుది ్వకరణం,పంచగ్వ్యప్రాశనము, కలశస్థాపన, అభిషేకము మధ్యాహ్నం 12 గంటలకు మహా మంగళహారతి తీర్ధ ప్రసాదాలు, సాయంత్రం ఆరు గంటలకు గణపతి హోమం, సుదర్శనహోమము, ప్రదోషపూజ, రాత్రి 8 గంటలకు మహా మంగళహారతి, రాత్రి 8.30కి గీతోపన్యాసములు, ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. 21న ఉదయం 8 గంటల నుండి ప్రాత:కాలపూజ, పంచామృతాభిషేకం, 10 గంటలకు రుద్ర హోమము, నవగ్రహ వాస్తు హోమములు, 12 గంటలకు అష్టదిక్పాలక కూష్మాండబలి ప్రదానం, పూర్ణాహుతి, కలశ ఉద్వాసన, మహామంగళహారతి తదితుర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని, రాత్రి భజన పోటీలు ఉంటాయని వారు తెలిపారు.



# రైతులు మామిడి పూతలో అవగాహన కల్పించుకుంటే అధిక దిగుబడులు

**: ఆత్మకూరు ఉద్యాన శాఖ అధికారిని చందన.**



**ఆత్మకూరు జనవరి 17, ప్రభాతవార్త :** ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీని రైతులు సద్వినియోగం చేసుకునే విధంగా ముందుకు రావాలని రైతు మామిడి సాగులో అవగాహన కల్పించుకుంటే అధిక దిగుబడి పొంది అధిక లాభాలు పొందవచ్చని ఆత్మకూరు ఉద్యాన శాఖ అధికారిని చందన అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ వాతావరణం, ఉష్ణోగ్రతలు మార్పు, అధిక వర్షాల కారణంగా ఈ సంవత్సరం మామిడి తోటల్లో పూత ఆలస్యంగా వచ్చే అవకాశం ఉందన్నారు, పూత వచ్చిన సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే పూత నల్లబడి రాలిపోయే ప్రమాదం ఉందన్నారు. మామిడి సాగులో రైతులు కొద్దిపాటి మెలకువలు పాటిస్తే ఎలాంటి నష్టం వాటిల్లదని సూచించారు. మామిడి తోటలో పూత ఆలస్యమైతే సూక్ష్మ పోషకాలు పిచికారి చేయాలన్నారు. పూమొగ్గలను ఉత్తేజపరిచేందుకు రెండు గ్రాముల బోరాక్స్ పొడిని లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే 13045 ఐదు గ్రాములను లీటర్ నీటి కలిపి ఫార్ములా నాలుగు ప్రకారం పిచికారి చేయాలన్నారు దీనివల్ల పూత రాలిపోవడం ఆగడంతోపాటు ఆలస్యమైన పూత వస్తుందని అన్నారు. పూత రాలుతుంటే నీటిలో కరిగే గంధకాన్ని 20 లీటర్ల నీటిలో 5ద కలిపి పిచికారి చేయాలన్నారు. పూత, పిందే దశల పొగ మంచు, అధిక తేమ, ఆకుపచ్చ తెగులు, పూతమాడు వంటివి వస్తే నీటిలో కరిగే గంధకాన్ని లీటర్ నీటికి మూడు గ్రాములు కలిపి పూతకు ముందు తర్వాత పిచికారి చేయాలన్నారు. తేనె మంచు పురుగులు, తామర పురుగులు ఎక్కువగా ఉంటే 1.65 ఎంఎల్ భూప్రొజిన్ లీడర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు పూత వచ్చిన తర్వాత డ్రిప్ ద్వారా లేదా తేలికగా నీటి యాజమాన్య పద్ధతులను పాటిస్తూ నీటి ఎద్దడి ఏర్పడకుండా సరైన సమయంలో నీటిని అందించాలన్నారు. 1/2 కేజీ యూరియా పావు కేజీ పొటాష్ ను కలిపి చెట్టు చెట్టుకు వేయడం ద్వారా కాయ ఎదుగుదల బాగుంటుందన్నారు. పిందె దశలో మామిడి పండ్లకు కవర్లు తొడగడం ద్వారా మంచి నాణ్యత, ధర లభిస్తుందని అన్నారు, కోత సమయంలో పండ్లను ఈగలు ఎక్కువగా ఆకర్షించి పండ్ల నాణ్యతను దెబ్బతిస్తాయని దీని నివారణకు ఎకరాకు 8 నుంచి 10 లింగాకర్షక బుట్టలను వాడాలన్నారు. కవర్లు వేసుకునేందుకు ఉద్యానవన శాఖ ద్వారా హెక్టార్కు 25వేల సబ్సిడీని అందిస్తుందని, అలాగే మార్కెట్కు తరలించేందుకు ట్రేల కోసం సబ్సిడీతో 120 కే అందించడం జరుగుతుందని అన్నారు. ఉద్యాన శాఖ ద్వారా అందించే సబ్సిడీని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూత ఆలస్యమైన రైతులు అధైర్య పడకుండా అధికారుల సూచనలు సలహాలు పాటిస్తే మామిడిలో అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. మామిడి సాగులో ఎలాంటి సమస్యలు తలెత్తిన ఉద్యాన శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె తెలియజేశారు చిన్న సన్న కారు రైతులకు ఉద్యమన శాఖ ఆధ్వర్యంలో ఇస్తున్న సబ్సిడీలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆమె మీడియా సమక్షంలో తెలియజేశారు

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు జయంతి

**: వై నాగేశ్వరరావు యాదవ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు డీసీఎంఎస్ చైర్మన్**



**కర్నూలు హాస్పిటల్ జనవరి 18 ప్రభాతవార్త :** ఈరోజు కర్నూలు నగరంలోని శ్రీకృష్ణదేవరాయ కూడలి నందు శ్రీకృష్ణదేవరాయ జయంతి..సందర్భంగా పూలమాలలు సమర్పించి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ..బిసి నాయకులు బాల మద్దయ్య యాదవ్ శేష పని, సదానందము అయ్యన్న, సింధు నాగేశ్వరరావు మద్దిలేటి మల్లీ, రమేష్ మొదలైన వారంతా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ..బీసీ నాయకులు మాట్లాడుతూ యాదవరాజులలో శ్రీకృష్ణదేవరాయలు అగ్రగన్యుడు జనారంజకుడు పరిపాలన అధ్యక్షుడైన తన పరిపాలన కాలంలో నీటి సరఫరా లో గాని రోడ్లు విస్తరించడంలో మొదలైన అనేక సంస్కరణలు తీసుకొని వచ్చి ప్రజలకు మంచి పరిపాలన సాగించాడు యాదవులకు బీసీలకు ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఇప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పల్లా శ్రీనివాసరావు రాష్ట్ర టిడిపి అధ్యక్షులుగా నిర్మించడం జరిగింది అలాగే వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా సత్య కుమార్ యాదవ్.. నియమించి యాదవులకు పెద్దపీట వేయడం జరిగింది. అలాగే బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికలలో కల్పించి యాదవులకు బీసీలకు సముచిత స్థానం కల్పించడం జరిగింది. అలాగే బీసీలకు రక్షణ చట్టం తీసుకొస్తానని మాట ఇచ్చిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నారా లోకేష్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదాలపై వాహనదారులు అప్రమత్తంగా ఉండండి

**: అతివేగం ప్రాణానికే ప్రమాదం**
**: ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి**



**ఆత్మకూరు జనవరి 17 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాలపై వాహనదారులు అప్రమత్తంగా ఉండే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని వాహన డ్రైవర్లకు ప్రజలకు రహదారి భద్రతపై ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి అవగాహన కల్పించారు శనివారం పట్టణంలోని పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్లో జాతీయ రహదారిపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్ బీ శాఖ, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (నేషనల్ హైవే - ఏపీఆర్డీసీ) సంయుక్తంగా కలిసి చేశారు ఆత్మకూరు అర్బన్ సీఐ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రహదారి ప్రమాదాల సంఖ్య ఆందోళనకర స్థాయిలో పెరుగుతోందని అన్నారు. చాలా ప్రమాదాలు అతివేగం, నిర్లక్ష్యం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్లే జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఫోర్ వీలర్ వాహనాల్లో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వినియోగం అలవాటు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనం నడపరాదని, అది కేవలం డ్రైవర్‌కే కాకుండా రహదారిపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు తెస్తుందని హెచ్చరించారు. అతివేగం వల్ల వాహనాలపై నియంత్రణ కోల్పోయి ప్రమాదాలు చోటుచేసుకుంటాయని, అందుకే వేగ నియంత్రణ పాటించడం అత్యంత అవసరమని తెలిపారు. రహదారి భద్రత ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుని బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు రహదారి భద్రతపై అవగాహన పత్రాలను పంపిణీ చేశారు. ప్రజలు ఈ సూచనలను ఆచరణలో పెట్టి తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది పట్టణ ప్రజలు డ్రైవర్లు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర న్యాయశాఖ మంత్రి, టీడీపీ జిల్లా అధ్యక్షురాలిని కలిసిన అబ్దుల్‌సుభాన్ బృందం



**హొళగుంద, జనవరి 17, ప్రభాతవార్త;** రాష్ట్ర మైనార్టీ, న్యాయశాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మలను టీడీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.అబ్దుల్‌సుభాన్ బృందం శనివారం కలిశారు. ఆలూరు ప్రజలకు వెలుగై నిలిచిన నాయకత్వం, ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ సూచన మేరకు మంత్రిని క్యాంపు కార్యాలయంలో కలిసి సన్మానించడం జరిగిందని టీడీపీ కర్నూలు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.అబ్దుల్‌సుభాన్ తెలిపారు. హొళగుంద మండల ముస్లీంల శ్మశాన వాటికకు ప్రహరీగోడ నిర్మాణం గురించి మంత్రికి విన్నవించడం జరిగిందన్నారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించడమే గాక శ్మశాన వాటిక ప్రహరీగోడ నిర్మాణానికి అవసరమైన అధికారిక ప్రతిపాదనల మంజూరు కోసం తక్షణమే విజయవాడ మైనార్టీ రాష్ట్ర కార్యాలయాలనికి ప్రతిపాదనలు పంపి సహకారం అందిస్తామని భరోసానిచ్చారన్నారు. హొళగుందలో ఉర్దూ పాఠశాలకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాల కల్పన, ఉర్దూ, ఇంటర్మీడియెట్ కళాశాల నిర్మాణం కోసం మంత్రికి విన్నవించగా, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మను కలిసి శాలువా, పూలమాలలు వేసి సన్మానించారు. హొళగుంద మండలకేంద్రానికి వాడవాడలా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు ఎస్‌డీఎఫ్ నిధుల మంజూరుకు ప్రత్యేకంగా కృషి చేయాలని కోరినట్లు చెప్పారు. దశాబ్దాల నుంచి హొళగుంద మండల ప్రజలను పీడిస్తున్న ఆదోని-ధణాపురం రహదారి నిర్మాణం చేపట్టాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఆదం, బూత్ కన్వీనర్లు వలిబాష, బషీర్ తదితరులు పాల్గొన్నారు.



## మహానందిలో పోటెత్తిన భక్తులు



**మహానంది, జనవరి 17, ప్రభాతవార్తః** మహానంది పుణ్యక్షేత్రంలో భక్తులు పోటెత్తారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా సెలవులు రావడంతో పిల్లాపాపలతో శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వారి దర్శనార్థమై వచ్చారు. ముందుగా ఆలయ పరిసరాల్లోని కోనేర్లలో పుణ్యస్నానాలు చేసి క్యూలైన్ల ద్వారా స్వామివార్ల దర్శనం చేసుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో వుంచుకొని ఈవో శ్రీనివాసరెడ్డి, ఏఈవో మధుల అదేశాల మేరకు సూపరింటెండెంట్‌లు శశిధర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్యలు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

## రైలు ఢీకొని ఎలుగుబంటి మృతి



**మహానంది, జనవరి 17, ప్రభాతవార్తః** నల్లమల అటవీప్రాంతంలో ప్రమాదవశాత్తు రైలు ఢీకొని ఎలుగుబంటి మృతి చెందింది. గాజులపల్లె, రైల్వేస్టేషన్, చలమ రేంజ్ అధికారి ఉదయ్ దీప్ ఆధ్వర్యంలో వైద్యాధికారి శివానంద్ పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం ఖననం చేశారు. ఈకార్యక్రమంలో చలమ సెక్షన్ అఫీసర్ విజయ వర్ధన్, బీట్ అఫీసర్ మద్దిలేటిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు ఎమ్మెల్యేను కలిసిన హొళగుంద వైసీపీ నాయకులు



**హొళగుంద, జనవరి 17, ప్రభాతవార్త;** హైదరాబాద్‌లో మోకాళ్ల ఆపరేషన్ చేయించుకుని తిరిగి స్వగ్రామమైన చిప్పగిరికి వచ్చిన ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షిని శనివారం క్యాంపు కార్యాలయంలో హొళగుంద వైసీపీ నాయకులు కలిసి పరామర్శించారు. ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని వారు ఆకాంక్షించారు. స్పందించిన ఎమ్మెల్యే తొందరలోనే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటానని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో హొళగుంద మండల కో కన్వీనర్ లక్ష్మన్న, జిల్లా ఉపాధ్యక్షుడు గిరి, వైసీపీ నాయకులు గాదిలింగ, వెంకటేష్, రఫీక్, వైసీపీ నాయకులు, సి.శేఖర్, కె.శేఖర్, బి.సిద్ధప్ప, మజ్జిగ సిద్ధప్ప, జదేప్ప, శేషప్ప, గాదిలింగ, తిమ్మారెడ్డి, గర్జప్ప, శేషన్న, లక్ష్మన్న, పోతులింగ, వెంకటేష్, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి 50వేలు విరాళం

**బనగానపల్లె జనవరి 17 ప్రభాతవార్త :** మండలంలోని టంగుటూరు గ్రామ పొలిమేరలో వెలిసిన పెద్దమ్మతల్లి ఆలయ అభివృద్ధికి కెనడాలో నివాసం ఉంటున్న నంద్యాల జిల్లా గోస్పాడు మండలం ఎం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన కీ శే యేర్వ వెంకటసుబ్బారెడ్డి శ్రీమతి ఉమామహేశ్వరమ్మ గార్ల కుమారుడు శ్రీ గోవర్ధన రెడ్డి శ్రీమతి మోనిక దంపతులు వీరి కూతురు చిరంజీవి అనికా రెడ్డి వీరి కుటుంబ సభ్యులు శ్రీ దివాకర్ రెడ్డి లు 50116 రూపాయల విరాళం అన్నదాన సత్రం భవన నిర్మాణానికి శనివారం ఆలయ కమిటీ వారి కి అందజేయడం జరిగింది దాతలకు వారి కుటుంబ సభ్యులకు శ్రీ పెద్దమ్మతల్లి ఆశీస్సులతోపాటు కమిటీ వారి తరఫున కృతజ్ఞతలు తెలియజేసారు.

